క్లుప్తంగా

8న జాబ్ మేళా



జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నరసన్నపేట: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 8న జలుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని సంస్థ జిల్లా అధికారి పీబీ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు పోస్టర్‌ను పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, నరసన్నపేట, జలుమూరు ఎంపీపీలు ఆరంగి మురళి, వాన గోపితో కలిసి నరసన్నపేటలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో 11 కంపెనీల నుంచి ప్రతినిధులు వచ్చి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. పదో తరగతి నుంచి పీజీ వరకు ఏదైనా విద్యా అర్హత కలిగిన నిరుద్యోగులు హాజరుకావచ్చన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ 63010 45132, 63012 75511 నంబర్లను సంప్రదించాలన్నారు. జలుమూరు జేసీఎస్ కన్వీనర్ ధర్మాన జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

బూర్జ: మండలంలోని కొల్లివలస గ్రామంలో గల అభయ ఆంజనేయస్వామి ద్వితీయ వార్షికోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. భక్తులు వేకువజాము నుంచి బారులు తీరారు. ప్రధాన అర్చకులు బంకుపల్లి ప్రసాద్ శర్మ, పువ్వుల మణికంఠశర్మ, ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


సమగ్ర భూసర్వేతో రైతులకు మేలు



డ్రోన్‌తో సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: సమగ్ర భూసర్వేతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పోలాకి మండలం మబగాం రెవెన్యూ పరిధిలో జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. అనంతరం డ్రోన్ ద్వారా జరుగుతున్న సర్వే తీరును పరిశీలించారు. భూసర్వే చారిత్రాత్మక ప్రయత్నమని, తాను రెవెన్యూ మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన ఈ కార్యక్రమం గొప్ప గౌరవాన్ని తెచ్చిపెట్టిందన్నారు. ఇప్పటికే చాలాచోట్ల సర్వే పూర్తిచేసి హక్కుదారులకు పత్రాలు సైతం అందజేయటం జరిగిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి పారదర్శకంగా జరుగుతున్న ఈ పనులు భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రెవెన్యూ, సర్వే అధికారులు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, రైతులు పాల్గొన్నారు.

రోశయ్యకు ఘన నివాళి



రోశయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న సూరిబాబు

నరసన్నపేట: తమిళనాడు మాజీ గవర్నర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య రాజకీయం అపర చాణిక్యుడని రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు అన్నారు. రోశయ్య జయంతిని మంగళవారం స్థానిక శర్వాణి స్కూల్లో నిర్వహించారు. రోశయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. రోశయ్య జీవిత విశేషాలు, ఆయన చూపిన రాజనీతిని సూరాబాబు వివరించారు. శర్వాణి సంస్థల డైరెక్టర్ సాయి రాణి, ప్రిన్సిపాల్ చల్ల ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలే గుర్తింపునిస్తాయి



హెచ్‌ఎంను సత్కరిస్తున్న ఎంఈఓ బాలరాజు

సరుబుజ్జిలి: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వారికే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ఎంఈఓ డి. బాలరాజు అన్నారు. సరుబుజ్జిలి ప్రాథమిక పాఠశాలలలో హెచ్‌ఎంగా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఎం.అప్పలాచార్యులను మంగళవారం సత్కరించారు. ఎంఈఓ-2 శ్రీనివాసరావు, పీఎంసీ చైర్మన్ పి.శ్రీనివాసరావు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ పైడి మురళీకృష్ణ, సీఆర్పీ బెండి చిన్నారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆమదాలవలస రూరల్: తొగరాంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న సర్పంచ్ తమ్మినేని వాణీసీతారాం, అధికారులు



సరుబుజ్జిలి: సరుబుజ్జిలి సచివాలయం వద్ద జగనన్న సురక్షలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కొత్తూరు: గూనభద్రలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నరసన్నపేట: కరగాంలో ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ

జగనన్న సురక్షతో ప్రజలకు రక్ష



సారవకోట: కుమ్మరిగుంటలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లోని పలు గ్రామసచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అధికారులతో కలిసి లబ్ధిదారులకు 11 రకాల ఉచిత సేవలకు సంబంధించిన ధ్రువపత్రాలు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మెళియాపుట్టి: జాడుపల్లిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



హిరమండలం: మహలక్ష్మీపురంలో ధువపత్రాలు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



బూర్జ: పాలవలసలో మాట్లాడుతున్న ఎంపీపీ కర్నేన దీప

అన్ని వార్డులకు.. పూర్తిస్థాయిలో తాగునీరు

- ఆమదాలవలస మున్సిపాలిటీ శివారు ప్రాంతాల్లో 15 రక్షిత మంచినీటి పథకాలు
- 3 టాంకర్లతో తాగునీరు సరఫరా
- వంశధార, నాగావళి నదుల నుంచి డైరెక్టు పైపులైన్ల ద్వారా ప్రతిరోజూ తాగునీరు అందజేత
- ఇంకా మెరుగ్గా తాగునీరు అందించేందు రూ.62.38 కోట్ల నిధులతో తాగునీటి ప్రాజెక్టు నిర్మాణం

ఆమదాలవలస: గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆమదాలవలస మున్సిపాలిటీ ప్రజలకు ప్రతిరోజూ తాగునీరు మెరుగ్గానే సరఫరా అవుతోంది. తాగునీటి సమస్యల ప్రజల నుంచి అధికారులకు ఇటీవల కాలంలో ఎటువంటి ఫిర్యాదు అందలేదు. ఈనాడులో మాత్రం శివారు ప్రాంతాల్లో దాహం కేకలు అనే వార్త మంగళవారం ప్రచురితం అయింది. ఇందులో ఏ మాత్రం నిజం లేదని మున్సిపాలిటీ ప్రజలు, అధికారులు చెబుతున్నారు. శివారు



పార్వతీశ్వరునిపేటలో గల రక్షిత మంచినీటి పథకం

ప్రాంతాలైన తిమ్మాపురం, జగ్గుశాస్త్రులపేట, చొట్టవానిపేట, ఊసవానిపేట, గేదెలవానిపేట, చింతాడ, పంతులపేట, లక్ష్ముడిపేట, వెంకయ్యపేట, సొట్టవానిపేట, గేదెలవానిపేట తదితర ప్రాంతాల్లో 15 రక్షిత మంచినీటి పథకాల ద్వారా నిత్యం తాగునీరు అందుతోంది. పలు గ్రామాల్లోని ఎత్తైన ప్రాంతాలకు పైపులైన్ల ద్వారా తాగునీరు అందడం లేదని ప్రజల విన్నపం మేరకు.. నిత్యం మూడు ట్యాంకర్లతో తాగునీటి సరఫరా జరుగుతోంది. వంశధార, నాగావళి నదుల నుంచి డైరెక్టుగా పైపులైన్లతో మున్సిపాలిటీ ప్రజలకు నిత్యం తాగునీరు అందుతోంది. ఇటీవల ఒక పైపులైన్ మొరాయిస్తే మరొక పైపులైన్ ద్వారా తాగునీరు అందించేందుకు, కొన్నిచోట్ల లీకులుగా ఉన్న పైపులైన్లను తొలగించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. రూ.61.38 కోట్ల వ్యయంతో పూర్తిస్థాయిలో 23 వార్డులకు తాగునీరు అందించే విధంగా తాగునీటి ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ పనులు పూర్తయితే 24 గంటలూ తాగునీటిని సరఫరా చేయవచ్చని మున్సిపల్ అధికారులు అంటున్నారు.

ప్రతిరోజు తాగునీరు వస్తోంది



గతంలో కంటే ప్రసుతం తాగునీరు పూర్తిస్థాయిలో అందుతోంది. మా గ్రామానికి ట్యాంకర్‌తో కూడా తాగునీరు తీసుకువస్తున్నారు. గ్రామంలో రెండు బోర్లు కూడా ఉన్నాయి. కొత్తగా వేస్తున్న పైపులైన్‌లు కూడా మా గ్రామం వద్దకు వచ్చేస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ పనులు పూర్తయితే తాగునీటి ఇబ్బంది ఉండదు.

– దండుపాటి రాజేశ్వరి, గృహిణి, జగ్గుశాస్త్రులపేట, ఆమదాలవలస మున్సిపాలిటీ

ఎటువంటి ఫిర్యాదు అందలేదు..



మున్సిపాలిటీలోని 23 వార్డుల్లో అన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందిస్తున్నాం. శివారు ప్రాంతాలకు 15 రక్షిత మంచినీటి పథకాల ద్వారా తాగునీరు అందుతోంది. 23 వార్డుల పరిధిలో గల 11,475 కుటుంబాలున్నాయి. 49 వేల మంది జనాభా నివసిస్తున్నారు. ఒక్కో మనిషికి రోజుకు 90 లీటర్ల చొప్పున పూర్తిస్థాయిలో తాగునీటిని అందిస్తున్నాం. అలాగే కొన్ని గ్రామాలకు ట్యాంకర్లతో నిత్యం నీరు సరఫరా చేస్తున్నాం. ప్రస్తుతం తాగునీరు అందడం లేదని మాకు ఏ గ్రామం నుంచి ఎటువంటి ఫిర్యాదు అందలేదు. నూతనంగా పైపులైన్ల నిర్మాణాలు కూడా చేపడుతున్నాం. ప్రస్తుతం తాగునీరు అందించడంలో ఎటువంటి ఆటంకాలు లేవు.

– కె.అప్పలనాయుడు, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస

ప్రజాసంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం



ఆమదాలవలస రూరల్: వంజంగిపేటలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

ఆమదాలవలస రూరల్: ప్రజాసంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని వంజంగిపేట, సువ్వారిపేట, వంజంగి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని తెలియజేసే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ నాలుగేళ్ల పాలనలో గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశారమన్నారు. ఇంటి వద్దకే సచివాలయ పాలన తీసుకువచ్చి పథకాలను అందజేస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికే అధికారులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రజలను మభ్యపెట్టడానికి టీడీపీ నాయకులు వస్తారని, వారి మాయమాటలను నమ్మవద్దన్నారు. గడిచిన టీడీపీ పాలనలో ప్రజలకు, ఏం చేశారో నిలదీయాలన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, పీఏసీఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పొన్నాడ రాము, గురుగుబెల్లి నీలారావు, తాండ్ర ధనుంజయ రావు, కూటికుప్పల సన్యాసిరావు, గురుగుబెల్లి చలపతిరావు, పేడాడ రమణమూర్తి, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు..

ఆమదాలవలస మండలంలోని వంజంగిలో రూ.1.20 కోట్లు, వంజంగిపేటలో రూ. 60 లక్షల నిధులతో ఇంటింటా తాగునీటి కుళాయిలకు స్పీకర్ తమ్మినేని సీతారాం మంగళవారం శంకుస్థాపన చేశారు. జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సూర్యనారాయణ, ఏపీఎం పైడి కూర్మారావు, ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అల్లూరి పోరాటం స్ఫూర్తిదాయకం



ఎల్.ఎన్.పేట: ఎంపీడీఓ కార్యాలయం వద్ద అల్లూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

మన్యం వీరుడు, స్వాతంత్య్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజాసంఘాలు, గిరిజన సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కార్యక్రమాల్లో పాల్గొని అల్లూరి సీతారామరాజు విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు. స్వాతంత్య్ర సాధనకు ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని వక్తలు కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



సారవకోట: పీహెచ్‌సీ ఆవరణలోని అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, గిరిజన నాయకులు



ఆమదాలవలస రూరల్: తహసీల్దార్ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అధికారులు



కొత్తూరు: దిగువదొండమానుగూడలో అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆదివాసీ గిరిజన నాయకులు



నరసన్నపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ పి.లత, అధ్యాపకులు



బూర్జ: పెద్దపేటలో ఆర్ట్స్ సంస్థలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, అధికారులు

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న చింతాడ రవికుమార్

ఆమదాలవలస: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన ఈ నాలుగేళ్లలో మన రాష్ట్రం దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెంది మొదటి స్థానం సాధించిందని వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలసలో గల జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. 2014లో 9.2 శాతం ఆర్థిక వృద్ధితో దేశంలో 7వ స్థానంలో ఉన్న మన రాష్ట్రాన్ని 2019 నాటికి 5.42 వృద్ధితో 22వ స్థానానికి దిగజార్చిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. 2014–19 మధ్య కాలంలో రూ.2,60,000 కోట్లు అప్పుచేశారన్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్, కాంట్రాక్టర్లకు బిల్లులు మొదలైనవి రూ.65,000 కోట్లు బకాయిలు పెట్టారన్నారు. రాష్ట్ర ఖజానాలో రూ.100 కోట్లు మాత్రమే ఉంచారన్నారు. అటువంటి రాష్ట్రాన్ని సీఎం జగన్ అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు. ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచి, రాష్ట్రానికి ఆదాయం వచ్చేలా చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. వైఎస్సార్‌సీపీ 6,30,000 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. ఇవి చంద్రబాబు హయాంలో కన్నా 60 శాతం ఎక్కువన్నారు. పార్టీ కార్యకర్తలు కె.ఈశ్వరరావు, ఎం .ఈశ్వరరావు, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాబును ఏదైనా ఆస్పత్రిలో చూపించండి

- అలా వదిలేస్తే రాష్ట్రానికి ప్రమాదం
- లోకేష్ పనిలేక తిరుగుతున్నారు
- మేనిఫెస్టో శతశాతం నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దే..
- స్పీకర్ తమ్మినేని సీతారాం



మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: మతి భ్రమించి మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడిని ఏదైనా ఆస్పత్రిలో చూపించాలని, అలా వదిలేస్తే రాష్ట్రానికే ప్రమాదమని స్పీకర్ తమ్మినేని సీతారాం ఎద్దేవా చేశారు. ఆయన మంగళవారం శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధి లక్ష్ముడిపేటలో 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల పరిధిలో 265 మందికి పలు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ సంక్షేమ పాలనను చంద్రబాబు చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. జనం అండ ఉన్న జగన్ ప్రభుత్వాన్ని ఏమీ చేయలేరని అన్నారు. ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతోనే సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 15 వేల సచివాలయాల పరిధిలో 1.60 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూర్చే విధంగా 11 రకాల అవసరాలకు సంబంధించి తక్షణ పరిష్కారం అందించే కార్యక్రమాన్ని ఇంత విస్తృతంగా చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనని అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల బాగు కోరుకోవాలని, ప్రజలకు పథకాలు అందకపోతే ప్రభుత్వంతో పోరాడాలని, అలా కాకుండా బురద జల్లాలనుకోవడం సమంజసం కాదన్నారు.

రాష్ట్రంలో చంద్రబాబు నాయుడిని గెలిపించాలంటే దొంగోడి చేతికి తాళం ఇచ్చినట్లు అవుతుందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జన్మభూమి కమిటీల పేరుతో ప్రజా ధనాన్ని భోంచేసిన ఘనత బాబుదన్నారు. పనిలేక తిరుగుతున్న లోకేష్ దొంగ హామీలతో జనాలను మోసం చేయడానికి చూస్తున్నారన్నారు. ఇద్దరూ ఓటమి భయంతో మతి భ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, సచివాలయాల కన్వీనర్ ఎ.ఉమామహేశ్వరరావు, పార్టీ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు దుంపల చిరంజీవిరావు, బోర చిన్నంనాయుడు, సాధు కామేశ్వర రావు, డి.శ్యామలరావు, పార్టీ నాయకులు బొడ్డేపల్లి రాజు, సంపదరావు రామారావు, పొడుగు శ్రీనివాస రావు, మామిడి రమేష్,పి. చిన్నారావు, ఎస్. చిరంజీవి, కుప్పిలి. సత్యన్నారాయణ , మున్సిపల్ ఎఈ కె. అప్పలనాయుడు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఔదార్యం..

కొత్తూరు: మండలంలోని కుంటిభద్ర గ్రామానికి చెందిన భగత్ సింగ్ ట్రస్టు సభ్యులు ఔదార్యం చాటుకున్నారు. హిరమండలం మండలం అక్కరాపల్లికి చెందిన సవిరిగాపు భవాని, తిరుపతిరావుల 14 నెలల కుమారుడి గుండె ఆపరేషన్ కోసం రూ.75 వేలు మంగళవారం అందజేశారు. హిరమండలం మండలం గులుమూరు గ్రామానికి చెందిన గొర్లె జగదీశ్వరరావుకు వెన్నుపూస విరిగిపోవడంతో వైద్యం ఖర్చుల కోసం రూ.25 వేలు అందించారు. పార్వతీపురం మన్యం జిల్లా సింగిడి గ్రామానికి చెందిన గణేష్ నాయక్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకుని రూ.10 వేలు అందజేశారు. ట్రస్టు సభ్యులు నడిమింటి జగదీష్, బోడసింగి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



జగదీశ్వరరావుకు ఆర్థికసాయం అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

సంక్షిప్తంగా..

మిగులు సీట్లు భర్తీ

మెళియాపుట్టి: మండలంలోని పెద్దమడి గిరిజన సంక్షేమ గురుకుల (బాలురు) కళాశాలలో సీట్లు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపాల్ రేణుకేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 13, బైపీసీలో 14, సీఈసీలో 8 సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. 2022–23లో పదో తరగతి ఉత్తీర్ణులైన గిరిజన విద్యార్థులు ఫోన్ నంబర్ 9652666266, కళాశాలలో సంప్రదించాలన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించేందుకే పురస్కారాలు

కొత్తూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీకి చెందిన పలువురు విద్యార్థులకు రామరాజు చారిటబుల్ ట్రస్టు తరఫున నగదు పురస్కారాలను మంగళవారం ట్రస్టు చైర్మన్ ఎస్.రామరాజు అందజేశారు. ఈ ఏడాది పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేసి సత్కరించామన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకే తమవంతు సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ బండారి రవికుమార్, రిటైర్డ్ హెచ్‌ఎం ఎద్దు గోపాలదాసు నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైభవంగా చెవిటమ్మతల్లి పండగ



తప్పెటగుళ్లతో ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

ఆమదాలవలస: మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణాపురం గ్రామదేవత చెవిటమ్మతల్లి అమ్మవారి పండగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం గ్రామస్తులంతా కలిసి ఒకేసారి ఘటాలు, ముగ్రాటలతో గ్రామం శివారున కిల్లివాని చెరువు గట్టుపై ఉన్న అమ్మవారి ఆలయం వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. తప్పెటగుళ్లు, పులివేషం, వివిధ దేవుళ్ల వేషధారణలు ఆకట్టుకున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చారు.

అక్రమ నిర్మాణంపై నోటీస్

కొత్తూరు: మండంలోని నేరడి పంచాయతీ పరిధి జోగిపాడులోని సర్వే నంబర్ 49–1లో ఉన్న గ్రామ కంఠంలో అక్రమ నిర్మాణం చేపడుతున్న ఎస్.నరసింహమూర్తికి నేరడి పంచాయతీ కార్యదర్శి మంగళవారం నోటీస్ అందజేశారు. గ్రామ కంఠంలో ముందస్తు అనుమతి లేకుండా నిర్మాణం చేపడుతున్నట్లు నోటీస్‌లో పేర్కొన్నారు. నోటీస్ అందిన మూడు రోజుల్లో అక్రమ నిర్మాణాలు తొలగించకపోతే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కార్యదర్శి తెలిపారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

కొత్తూరు: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం ఏపీటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని ఏపీటీఎఫ్ కొత్తూరు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు వై.సత్యనారాయణ, కె.శాంతారావు అన్నారు. మండలంలోని కడుము, కడుము కాలనీ, హంస కాలనీ, బలద, కురిగాం, దిమిలి, రాయలతో పాటుపలు గ్రామల పాఠశాలలో సభ్యనమోదు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సంఘం ప్రతినిధులు రామచంద్రరావు, వి.శ్రీనివాసరావు, బాలకృష్ణ, ఎస్.శంకరరావు, ఏఎల్ దొర, లోకేష్, వివిధ పాఠశాలలకు చెందిన హెచ్‌ఎంలు పాల్గొన్నారు.